నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

### స్మైల్ పథకం

ఇది సంక్షిప్త రూపం దీన్ని విస్తరిస్తే సపోర్ట్ ఫర్ మార్జినలైజ్‌డ్ ఇండివిడ్యువల్స్ ఫర్ లైవ్లీహుడ్ అండ్ ఎంటర్‌ప్రైజ్ స్కీం. ఇందులో భాగంగా భిక్షాటన చేసే వారికి పునరావాసం కల్పించడంతో పాటు అవసరమైన వాళ్లకు నైపుణ్య శిక్షణ ఇస్తారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 81 నగరాల్లో 3.72 లక్షల మంది భిక్షాటన చేసేవారు ఉండగా, ఈ పథకం అమలు తర్వాత కేవలం 9958 మంది భిక్షాటన చేస్తున్నారని తాజాగా కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ పేర్కొంది. స్మైల్ పథకాన్ని 2022లో ప్రారంభించారు.

nipuna
Every Wednesday Free Supplement
7 మే 2025
పేజీలు 8

# కామన్ కార్బన్ మెట్రిక్ పద్ధతిని దేని కోసం అభివృద్ధి చేశారు?

## పర్యావరణ రసాయన శాస్త్రం



**1. గాలికి సంబంధించి సరైనవి గుర్తించండి?**
ఎ. వాతావరణం దాదాపు 78 శాతం నైట్రోజన్, 21 శాతం ఆక్సిజన్‌లతో కూడి ఉంది
బి. వాతావరణంలోని ఇతర వాయువులు, కార్బన్ డై ఆక్సైడ్, నియాన్, హైడ్రోజన్
సి. గాలిలోని కార్బన్ డై ఆక్సైడ్‌కు మంచి, చెడు రెండు లక్షణాలు ఉన్నాయి
డి. వాయు కాలుష్యాన్ని ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (AQI)తో కొలుస్తారు. ఎంత AQI ఎక్కువగా ఉంటే గాలి అంత శుభ్రంగా ఉంటుంది
1) బి, సి, డి 2) ఎ, బి, డి
3) ఎ, బి 4) ఎ, బి, సి

**2. ఓజోన్ పొర మందాన్ని తగ్గించే పదార్థాల వాడకాన్ని క్రమంగా తగ్గించి, నిలిపివేసే కార్యక్రమంలో ఏది/ ఏవి ముడిపడి ఉన్నాయి?**
1) బ్రెట్టన్ ఉడ్స్ కాన్ఫరెన్స్
2) మాంట్రియల్ ప్రొటోకాల్
3) క్యోటో ప్రొటోకాల్
4) నగోయా ప్రొటోకాల్

**3. గ్రీన్‌హౌస్ గ్యాస్ ప్రొటోకాల్ అంటే ఏమిటి?**
1) ఇది అంతర్జాతీయ గణన ఉపకరణం. దీని సహాయంతో ప్రభుత్వం వ్యాపార వర్గాలు గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల పరిమాణాన్ని అర్థం చేసుకోవడమే కాకుండా వాటిని నిర్వహిస్తారు
2) గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించేందుకు, పర్యావరణ మిత్ర సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించడానికి వర్ధమాన దేశాలకు ఐక్యరాజ్య సమితి అందించే ఆర్థిక ప్రోత్సాహం
3) 2022 నాటికి నిర్దేశిత స్థాయికి గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించేందుకు వీలుగా ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల మధ్య కుదిరిన అంగీకారం
4) ప్రపంచ బ్యాంకు చేపట్టిన బహుపాక్షిక ఆర్ఈడీడీ+ప్రోత్సాహకాలు

**4. భూ తాపాన్ని తగ్గించేందుకు, మానవ కార్యకలాపాల వల్ల వాతావరణంలోకి విడుదలవుతున్న కార్బన్ డై ఆక్సైడ్ సమస్యను పరిష్కరించడంలో భాగంగా ఏ ప్రదేశం/ ప్రదేశాల్లో కార్బన్‌ను భద్రంగా ఉంచవచ్చు?**
ఎ. వదిలేసిన బొగ్గు గనులు
బి. చమురు, గ్యాస్ నిక్షేపాలు అయిపోయిన రిజర్వాయర్లలో
సి. లోతైన భూగర్భ ప్రదేశాల్లోని ఉప్పు ఉన్న ప్రాంతాల్లో
1) ఎ, బి 2) సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**5. కాలుష్య సమస్యలు పరిష్కరించడంలో బయోరెమిడియేషన్ సాంకేతికతను ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనం/ ప్రయోజ నాలు ఏమిటి?**
ఎ. ప్రకృతిలో సహజంగా జరిగే బయోడీగ్రేడేషన్ విధానాన్ని మరికొంత విస్తరించి ఉపయోగించడం ద్వారా కాలుష్యాన్ని నివారించే సాంకేతికత
బి. సూక్ష్మజీవులను ఉపయోగించి బయోరెమిడియేషన్ ప్రక్రియ ద్వారా కాడ్మియం, లెడ్ వంటి భార లోహాల కాలుష్యాన్ని తొలగించడం
సి. జన్యు ఇంజినీరింగ్ విధానం ద్వారా బయోరెమిడియేషన్ కోసం ప్రత్యేకించిన సూక్ష్మజీవులను సృష్టించడం
1) ఎ 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**6. పర్యావరణ పరిరక్షణ చట్టం- 1986 ఏ చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు ఇస్తుంది?**
ఎ. పర్యావరణ పరిరక్షణలో ప్రజా ప్రాతినిధ్యానికి అందుకు అవసరమైన నియమ నిబంధనలు రూపొందించడానికి
బి. వివిధ వర్గాల నుంచి పర్యావరణంలోకి కాలుష్యాలను విడుదల చేయడంలో వాటి మోతాదును, ప్రమాణాలను స్థిరీకరిస్తుంది
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**7. పంటలు, జీవ వ్యర్థాలను కాల్చినపుడు ఏది వాతావరణంలోకి విడుదలవుతుంది?**
ఎ. కార్బన్ మోనాక్సైడ్ బి. మీథేన్
సి. ఓజోన్
డి. సల్ఫర్ డై ఆక్సైడ్
1) ఎ, బి 2) బి, సి, డి
3) ఎ, డి 4) ఎ, బి, సి, డి

**8. మీథేన్ హైడ్రేట్ నిక్షేపాలకు సంబంధించి సరైనది?**
ఎ. భూతాపం కారణంగా ఈ నిక్షేపాల నుంచి మీథేన్ వాయువు వాతావరణంలోకి విడుదలయ్యే ప్రమాదం ఉంది
బి. సాగర గర్భంలో, అరోటిక్ టండ్రా ప్రాంతంలో మీథేన్ హైడ్రేట్‌లు భారీ నిక్షేపాలు ఉన్నాయి
సి. ఒకటి, రెండు దశాబ్దాల తరువాత మీథేన్ హైడ్రేట్‌లు కార్బన్ డై ఆక్సైడ్‌గా మారతాయి
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**9. వాతావరణంలోకి విడుదలయ్యే సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులంటే ఆందోళన ఎందుకు?**
1) ఇవి సాగర జీవావరణకు హానికరమైనవి
2) ఇవి పిల్లలకు చర్మ క్యాన్సర్‌ను కలిగిస్తాయి
3) ఈ రేణువులు బాగా సూక్ష్మమైనవి కావడంతో ఇవి సేద్యపు జలాలతో పండే పంటల్లో జీవిస్తాయి
4) వీటిని ఆహార, కాలుష్య కారకాలుగా భావిస్తారు

**10. కార్బన్ సామాజిక వ్యయం అనే పదానికి ఏది ఎక్కువగా సరిపోలుతుంది?**
1) ఒక ప్రకటిత సంవత్సరంలో ఒక టన్ను కార్బన్ కలిగించే నష్టం ఆర్థిక విలువ అంచనా
2) ఒక దేశం తన పౌరులకు వస్తువులు, సేవలు అందించడానికి ఖర్చు చేసే శిలాజ ఇంధనాలు
3) వాతావరణ మార్పుల్లో ప్రతికూలత కారణంగా ఒక వ్యక్తి కొత్త ప్రదేశాల్లో నివసించడానికి అలవాటు పడటం కోసం చేసే ప్రయత్నాలు
4) ఒక వ్యక్తి తన కార్బన్ పాదముద్ర ద్వారా భూమిపై కలిగించే కార్బన్ వాయు ఉద్గారాలు

**11. భారతదేశానికి సంబంధించి పర్యావరణ మైత్రీపూర్వక వ్యవసాయ పద్ధతుల్లో ఆచరణాత్మకమైనవి ఏవి?**
ఎ. పంటల వివిధీకరణ
బి. చిక్కుడు వంటి కాయధాన్యాల పంటలు తీవ్రతరం
సి. టెన్సియోమీటర్ వాడకం
డి. నిలువుగా పేర్చిన పొరల్లో వ్యవసాయం (లంబ వ్యవసాయం)
1) ఎ, బి, సి 2) సి
3) డి 4) ఎ, బి, సి, డి

**12. గ్రామీణ రోడ్ల నిర్మాణంలో కార్బన్ వినియోగాన్ని తగ్గించడానికి, పర్యావరణ పరమైన సుస్థిరాభివృద్ధికి ఏ పదార్థాన్ని ఉపయోగిస్తారు?**
ఎ. కాపర్ స్లాగ్
బి. కోల్డ్ మిక్స్ అస్ఫాల్డ్ టెక్నాలజీ
సి. జియో టెక్స్‌టైల్స్
డి. హాట్ మిక్స్ అస్ఫాల్డ్ టెక్నాలజీ
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) డి 4) ఎ

**13. బెంజీన్ కాలుష్యానికి కారణాలు, కారకాలు ఏవి?**
ఎ. ఆటోమొబైల్ వాహనాల నుంచి వెలువడే పొగలు
బి. వంట చెరకును కాల్చడం
సి. వార్నిష్ పూత వేసిన కొయ్య పర్నిచర్ ఉపయోగించడం
డి. పాలియూరితెన్‌తో చేసిన వస్తువుల వినియోగం
1) ఎ, బి, సి 2) బి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

గ్రూప్స్, ఆర్ఆర్‌బీ, పోలీస్ ప్రత్యేకం

**14. నీలి కార్బన్ అంటే ఏమిటి?**
1) సముద్రాలు, తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థలు పట్టి ఉంచే కార్బన్
2) అటవీ జీవ వ్యర్థాల్లో, వ్యవసాయ నేలలో ఉండే కార్బన్
3) పెట్రోలియం, సహజ వాయువుల్లో ఉండే కార్బన్
4) ప్రస్తుత వాతావరణంలో ఉండే కార్బన్

**15. రాగి ఖనిజాన్ని కరిగించే పరిశ్రమల పట్ల ఆందోళన వ్యక్తమవుతుంది ఎందుకు?**
ఎ. వాటి ద్వారా కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువ పరిమాణంలో వాతావరణంలోకి విడుదలయ్యే అవకాశం ఉంది
బి. వాటి వల్ల బరువైన లోహాల అవశేషాలు వాతావరణంలోకి ప్రవేశించే అవకాశం ఉంది
సి. వాటి నుంచి సల్ఫర్ డై ఆక్సైడ్ కాలుష్యం వాతావరణంలోకి విడుదలయ్యే అవకాశం ఉంది
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**16. వాతావరణ పరిస్థితుల కారణంగా రాళ్లలోంచి పోషకాహార పదార్థాలు విడుదలై ఆహార వలయంలోకి చేరడం ఏ జీవ భూ రసాయన వలయాల్లో జరుగుతుంది?**
1) కార్బన్ వలయం
2) నైట్రోజన్ వలయం
3) ఫాస్ఫరస్ వలయం
4) ఏదీకాదు

**17. ఐక్యరాజ్య సమితి వాతావరణ కార్యక్రమం (యూఎన్ఈపీ) మద్దతు పొందిన కామన్ కార్బన్ మెట్రిక్ పద్ధతిని దేని కోసం అభివృద్ధి చేశారు?**
1) ప్రపంచ వ్యాప్తంగా జరిగే నిర్మాణ కార్యక్రమాల్లో కార్బన్ ఉద్గారాలను లేదా పుట్‌ప్రింట్‌ను అంచనా వేయడానికి
2) వ్యవసాయ వాణిజ్య కంపెనీలు కార్బన్ ఉద్గారాల వాణిజ్యంలోకి ప్రవేశించేందుకు అవకాశాలు కల్పించేందుకు
3) వివిధ దేశాలు విడుదల చేసే కార్బన్ ఉద్గారాలు లేదా పుట్‌ప్రింట్‌ను ఆయా ప్రభుత్వాలు లెక్క గట్టే సామర్థ్యం అందించేందుకు
4) ప్రపంచ వ్యాప్తంగా శిలాజ ఇంధనాల వాడకం వల్ల ఒక కాల పరిమితి లేదా ఒక యూనిట్ సమయంలో కార్బన్ ఉద్గారాలు లేదా పుట్‌ప్రింట్‌ను లెక్కగట్టేందుకు

**18. బిస్ఫెనాల్ ‘ఎ’ అనేది ఏ రకమైన ప్లాస్టిక్‌ల తయారీలో ప్రధానమైన పదార్థం? (ఇది ఇటీవల ఆందోళనకరమైన అంశంగా మారింది)**
1) తక్కువ సాంద్రత కలిగిన పాలీ ఇథిలీన్
2) పాలీ కార్బోనేట్
3) పాలీ ఇథిలీన్ టెరప్తలేట్
3) పాలీ వినైల్ క్లోరైడ్

**19. సరైన వాక్యాన్ని గుర్తించండి?**
ఎ. బ్రిటిష్ అటామిక్ బాంబ్ ప్రాజెక్ట్ దుర్ఘటన- 1957
బి. త్రీ మైల్ దీవి దుర్ఘటన- 1979
సి. చెర్నోబిల్ అణు దుర్ఘటన- 1986
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**20. రేడియో ధార్మిక కాలుష్య ప్రభావాలను గుర్తించండి?**
ఎ. జన్యుపరమైన ఉత్పరివర్తనాలు
బి. క్యాన్సర్ వంటి వ్యాధులు
సి. నేల సారవంతత తగ్గడం
డి. కణ విచ్ఛిత్తి
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-2, | 3-1, | 4-4, |
| 5-3, | 6-2, | 7-4, | 8-4, |
| 9-1, | 10-1, | 11-4, | 12-1, |
| 13-4, | 14-1, | 15-4, | 16-3, |
| 17-1, | 18-4, | 19-4, | 20-4. |

### ఏప్రిల్ 23 తరువాయి..

**20. వాయు కాలుష్యం నేపథ్యంలో దేశంలోని నగరాలను 2022కు అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. భివాడీ బి. న్యూఢిల్లీ
సి. దర్భంగా డి. గాజియాబాద్
1) న్యూఢిల్లీ, భివాడీ, దర్భంగా, గాజియాబాద్
2) భివాడీ, దర్భంగా, న్యూఢిల్లీ, గాజియాబాద్
3) గాజియాబాద్, దర్భంగా, న్యూఢిల్లీ, భివాడీ
4) దర్భంగా, గాజియాబాద్, భివాడీ, న్యూఢిల్లీ

**21. మైక్రో ప్లాస్టిక్‌లు అంటే ఎంత ఎగువ పరిమాణ పరిమితి కలిగిన చిన్న ప్లాస్టిక్ కణాలు?**
1) వ్యాసంలో 5 మి.మీ.
2) వ్యాసంలో 100 మి.మీ.
3) వ్యాసంలో 30 మి.మీ.
4) వ్యాసంలో 50 మి.మీ.

**22. పర్యావరణ కాలుష్యానికి దోహదపడే పదార్థాలను క్షీణింపజేయడానికి సూక్ష్మ జీవులను ఉపయోగించే ప్రక్రియను ఏ విధంగా పిలుస్తారు? (ఉదా: చమురు చిందడం)**
1) జీవ చికిత్స/ బయోరెమిడియేషన్
2) జీక ప్రక్రియ/ బయోప్రాస్పెక్టివ్
3) జన్యు చికిత్స/ జీన్ థెరపీ
4) ప్రోటిమ్ టెక్నిక్

**23. పర్యావరణానికి సంబంధించి స్మాగ్ అనే పదానికి నిర్వచనం?**
1) ఓజోన్, స్మోక్ 2) సౌండ్, ఫాగ్
3) సౌండ్, ఓజోన్ 4) స్మోక్, ఫాగ్

**24. ఏ వాయువు ఆటోమొబైల్ నుంచి వెలువడే బహిష్కృతాల ద్వారా గాలిలోకి చేరుకుంటుంది?**
1) CO 2) $CO_2$
3) $SO_2$ 4) $NO_2$

**25. ఓజోన్ పొర తరుగుదలకు ఏ పదార్థాలు వాతావరణంలోకి విడుదలవడానికి ముఖ్య కారణం?**
1) వాహనాల నుంచి CO విడుదల వల్ల
2) ఇంధనాల నుంచి $SO_2$ విడుదల వల్ల
3) క్లోరోఫ్లోరో కర్బన పదార్థాలు
4) వాతావరణంలో మీథేన్ వాయువు వల్ల

**సమాధానాలు**
20-2, 21-1, 22-1, 23-4,
24-1, 25-3.

అల్లం సాయికృష్ణ
విన్నర్స్ పబ్లికేషన్స్
9490140420

